నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023

SANGAREDDY

పేజీలు : 12
PAGES


సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే టికెట్ల చిచ్చు రాజుకుంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్‌ను కాటా శ్రీనివాస్‌గౌడ్‌కి కాకుండా ఇటీవలే పార్టీలో చేరిన నీలం మధుకు అధిష్ఠానం కేటాయించింది. నారాయణఖేడ్ అసెంబ్లీ టికెట్ కోసం సంజీవరెడ్డి, సురేశ్‌షెట్కార్ పోటీపడ్డారు. సంజీవరెడ్డిని పక్కనబెట్టి సురేశ్ షెట్కార్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ఇచ్చింది. పటాన్‌చెరు, నారాయణఖేడ్ టికెట్లు అమ్ముకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు కాటా శ్రీనివాస్‌గౌడ్, సంజీవరెడ్డి అనుచరులు మంగళవారం నిరసనలకు దిగారు. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నారంటూ దిష్టిబొమ్మలను దహనం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ అసెంబ్లీ టికెట్‌ను రూ.100 కోట్లకు రేవంత్‌రెడ్డి, జగ్గారెడ్డి అమ్ముకున్నారంటూ సోమవారం రాత్రి రామచంద్రాపురంలోని బీరంగూడ కమాన్ వద్ద, మంగళవారం గాంధీభవన్ ఎదుట, హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి నివాసం ఎదుట ధర్నా చేశారు. కాటా శ్రీనివాస్‌గౌడ్ భార్య సుధారాణి కాంగ్రెస్ అధిష్ఠానం, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జగ్గారెడ్డిలపై మీడియా సమావేశంలో తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పటాన్‌చెరు టికెట్ కాటా శ్రీనివాస్‌గౌడ్‌కు ఇవ్వకుండా కుట్రపూరితంగా అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదం కాంగ్రెస్ సీనియర్ నేత దామోదర్ రాజనర్సింహ, మరో సీనియర్ నేత జగ్గారెడ్డి మధ్య గొడవకు దారితీసింది. - సంగారెడ్డి, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ)

# కాంగ్రెస్‌లో.. కల్లోలం



- చిచ్చురాజేసిన టికెట్ల కేటాయింపు
- పటాన్‌చెరు, నారాయణఖేడ్ టికెట్లు అమ్ముకున్నారంటూ ఆగ్రహం

8



బీరంగూడలో అర్ధరాత్రి కాంగ్రెస్ శ్రేణుల విధ్వంసం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ రూ.100 కోట్లకు అమ్ముడుపోయిందని ప్రచారం
- రేవంత్‌రెడ్డి, జగ్గారెడ్డి పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ అమ్ముకున్నారని కాటా సుధారాణి ఆరోపణ
- అధిష్ఠానం తీరుపై గుర్రుగా దామోదర రాజనర్సింహ
- పార్టీ వీడుతానంటూ హెచ్చరికలు..?
- దామోదర, జగ్గారెడ్డి మధ్య వార్‌కు దారితీసిన పటాన్‌చెరు టికెట్ కేటాయింపు
- దామోదర నన్ను బద్నాం చేయిస్తున్నాడని జగ్గారెడ్డి ఆగ్రహం
- దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్
- ఎమ్మెల్యే టికెట్లు రాకపోవటంతో కాటా, సంజీవరెడ్డి పార్టీ వీడే యోచన
- రేవంత్‌రెడ్డి, జగ్గారెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



అందోల్: సమావేశానికి హాజరైన బూత్‌లెవల్ నాయకులు, కార్యకర్తలతో క్రాంతికిరణ్‌ను గెలిపించాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# పదికి పది గెలవాలి

- ఉమ్మడి మెదక్ జిల్లాలో క్లీన్‌స్వీప్ చేయాలి
- బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆ దిశగా కృషిచేయాలి
- లోకల్ బిడ్డ, అభివృద్ధిపై తపనున్నోడు క్రాంతికిరణ్
- కాంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రాష్ట్రాన్ని అమ్ముకుంటరు...
- కాంగ్రెసోళ్ల మాటలింటే మోసపోతం..గోసపడ్తం..
- బీఆర్‌ఎస్‌లో అభివృద్ధి కోసం తండ్లాటా...
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- అందోల్‌లో బూతుస్థాయి సమీక్షా సమావేశం

కాంగ్రెస్‌లో కుర్చీల కోసం కొట్లాట...

ఉమ్మడి మెదక్ జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాల్లో బీఆర్‌ఎస్ గెలవడం ఖాయమని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. మంగళవారం అందోల్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బూత్‌స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతితో కలిసి హాజరై మాట్లాడారు. అందోలు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌ను కార్యకర్తలు, ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. క్రాంతికిరణ్ స్థానికుడని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని, అందుకు ప్రత్యక్ష సాక్ష్యం మన పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం ఉదాహరణ అన్నారు. కాంగ్రెసోళ్లు కుర్చీల కోసం కొట్లాడుతుంటే, మనం అభివృద్ధి కోసం తండ్లాడుతున్నామని మంత్రి చెప్పారు. - అందోల్, నవంబర్ 7

నిపుణ IIIలో..

# నేడు మంత్రి కేటీఆర్ రోడ్ షో

- భారీ జనసందోహంతో మంత్రికి ఘన స్వాగతం
- ఇరవై వేలమందితో సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ
- కంది గ్రామ శివారులోని కింగ్స్ దాబా నుంచి బైక్‌ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరిక
- ఏర్పాట్లను పరిశీలించిన టీఎస్‌ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్

8



సంగారెడ్డిలో మంత్రి కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీఎస్‌ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్

# సీజ్ చేసిన నగదు విడుదల



- రూ.2.47 కోట్ల నగదు బాధితులకు అందజేత
- జిల్లా గ్రీవెన్స్ కమిటీలో ఆధారాల పరిశీలన
- సంగారెడ్డి ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్

3